epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 65 | శనివారం | 06.07.2024

## ఆఫీసర్స్.. ఆన్ డ్యూటీ



శాంతి భద్రత ల పరిరక్షణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆధ్వర్యంలో కమిషనరేట్ పోలీసులు హనుమకొండ, వరంగల్‌లోని ప్రధాన ప్రాంతాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ పెట్రోలింగ్‌లో సీపీ సైతం పాల్గొన్నారు. గడువు లోపు వ్యాపార సంస్థలు మూసివేయాల్సిందిగా వ్యాపారాస్తులకు సూచించారు. రాత్రి సమయాల్లో పోకిరిలతో పాటు నేరస్తులను నియంత్రయించేందుకు నగరంలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టనున్నట్టు ప్రకటించారు. *- మన చౌరాస్తా, వరంగల్*



జిల్లా పరిషత్ పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయా జిల్లాల కలెక్టర్లకే ప్రత్యేక అధికారులుగా బాధ్యత లు అప్పగిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం జనగామ జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జడ్పీ సీఈవో అనిల్ కుమార్ నుంచి బాధ్యత లను స్వీకరించారు. అనంతరం ఆయన కలెక్టరేట్‌లో పలు కార్యాలయాలను తనిఖీ చేసి.. ఆఫీస్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. *- మన చౌరాస్తా, జనగామ*



### వరంగల్, ఖమ్మం రహదారిపై
## ఘోర ప్రమాదం

- ఆటో, కారు ఢీ.. ముగ్గురి దుర్మరణం 3 లో

### రౌడీ షీట్లు ఓపెన్ చేసి..
## చెడ్డీల మీద ఉరికిస్తాం

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని ఘాటు వ్యాఖ్యలు
- దుమారం రేపుతున్న బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లొల్లి
- నేతల మాటల యుద్ధంతో వేడెక్కుతున్న రాజకీయం

బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా కార్యాలయం వరంగల్ రాజకీయ దుమారం రేపుతోంది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి తమ పార్టీ ఆఫీసు సక్రమమేనని, తమ పార్టీ ఆఫీసు ఇటుక కదిల్చినా.. గాంధీభవన్ కూలుతుందంటూ హెచ్చరించారు. దీనిపై స్పందించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులకు మతిభ్రమించిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ భవనాన్ని టచ్ చేస్తే గాంధీ భవన్ కూలుస్తామంటున్నారని మొగోళ్లయితే గాంధీభవన్‌ను టచ్ చేయాలని సవాల్ విసిరారు. ల్యాండ్ కబ్జాలు చేసినోళ్లపై రౌడీ షీట్ ఓపెన్ చేసి చెడ్డీలు మీద ఉరికిస్తమని ఘాటుగా హెచ్చరించారు. *- మన చౌరాస్తా, హనుమకొండ*



2 లో

General News



## రౌడీ షీట్లు ఓపెన్ చేసి..

# చెడ్డీల మీద ఉరికిస్తాం

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని ఘాటు వ్యాఖ్యలు
- దుమారం రేపుతున్న బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లొల్లి
- నేతల మాటల యుద్ధంతో వేడెక్కుతున్న రాజకీయం

**హనుమకొండ, మన చౌరాస్తా :** బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా కార్యాలయం వరంగల్ రాజకీయ దుమారం రేపుతోంది. గురువారం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. తమ పార్టీ ఆఫీసు సక్రమమేనని, తమ పార్టీ ఆఫీసు ఇటుక కదిల్చినా.. గాంధీభవన్ కూలుతుందంటూ హెచ్చరించారు. దీనిపై స్పందించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులకు మతిభ్రమించిందని, వారు చేసిన అక్రమాలను నెగ్గించుకునేందుకు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ భవనాన్ని టచ్ చేస్తే గాంధీ భవన్ కూలుస్తామంటున్నారని మొగోళ్లయితే గాంధీభవన్‌ను టచ్ చేయాలని సవాల్ విసిరారు. ల్యాండ్ కబ్జాలు చేసినోళ్లపై రౌడీ షీట్ ఓపెన్ చేసి చెడ్డీలు మీద ఉరికిస్తమని హెచ్చరించారు. దాస్యం వినయ్ భాస్కర్ చేసిన అక్రమాలు రెండు రోజులకు ఒకటి చొప్పున బయటపెడుతానని పేర్కొన్నారు. హన్మకొండ జిల్లాను నాశనం చేశారని ఫైర్ అయ్యారు. ఇక నర్సంపేటలో పీకలేని పెద్ది సుదర్శన్ రెడ్డి ఇక్కడి వచ్చి పీకుతాడా అంటూ ఘాటుగా విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా వాళ్లకు ఇంకా బుద్ధి రాలేదన్నారు. తాను వాళ్లలా గాలి మాటలు మాట్లాడడం లేదని, అన్ని అధారాలు ఉన్నాయని, వాళ్లకు ఆ స్థలాన్ని కేటాయించలేదని, ప్రెస్ క్లబ్ వెనకాల ఉన్న జాగా ఇస్తే వారు మార్పు కోసం లెటర్ పెట్టారు కానీ కేటాయించలేదన్నారు. ఇక కరెంటు మీటరు లేదని, ఇంటి నెంబర్ కూడా లేదని ఇవి నిజాలు కావో లేదో వాళ్లే చెప్పాలన్నారు. వాళ్ల దగ్గర ప్రూఫ్ లు ఉంటే తీసుకురావాలని హన్మకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సవాల్ విసిరారు. సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి, పీసీసీ సభ్యులు నమిండ్ల శ్రీనివాస్, మాజీ సమితి ప్రెసిడెంట్ అసోడ రాజయ్య, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయశ్రీ రజాలి, గుంటి శ్రీనివాస్, ఇనుగాల మానస రాంప్రసాద్, చీకటి శారద ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపెండ్యాల ఎస్ఎస్‌ను సందర్శించిన సీఎండీ

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** జనగామ జిల్లా చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌ను ట్రాన్స్‌కో సీఎండీ కె.వరుణ్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యుత్ గ్రిడ్ మ్యాప్ వాల్ ఫ్రేమ్, టేబుల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఆధునికంగా సబ్ స్టేషన్ ఆపరేషన్ కు పైలెట్ ప్రాజెక్టు ఆటోమేషన్ స్కీమ్ క్రింద జిల్లాలోని నిడిగొండ సబ్ స్టేషన్ లో స్కోప్ టి అండ్ డి కంపెనీ ద్వారా చిన్న పెండ్యాల సబ్ స్టేషన్ లో స్కిందర్ కంపెనీ ద్వారా ఆటోమేషన్ చేయడం జరిగిందని సిఎండి తెలిపారు. ఈ ఆటోమేషన్ సాఫ్ట్ వేర్ ఇన్‌స్టాలేషన్ పనులను పర్యవేక్షించి వాటి పని తీరును కంట్రోల్ అండ్ మానిటర్ కంపెనీ ఇంజనీర్లతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ ఆటోమేషన్ లో ఫీడర్ కంట్రోల్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ (రిమోట్ ఆపరేటింగ్) ద్వారా చేయవచ్చని తెలిపారు. ఆయన వెంట సీజీఎం (ఆపరేషన్ 2) కిషన్, జిఎం (ఐటీ) శ్రీనివాస్, జనగామ ఎస్సి (ఓపి) వేణుమాధవ్, విజిలెన్స్ డిఎం అనిల్, జనగామ డిఈ (ఓపి) లక్ష్మీనారాయణ రెడ్డి, స్టేషన్ ఘన్ పూర్ డిఈ(ఓపి) హుస్సేన్, ఏడీలు, నేను ఏఈలు ఇతర సిబ్బంది ఉన్నారు.



## బాసర ట్రిపుల్ ఐటీకి మోడల్ స్కూల్ విద్యార్థిని



**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండల మోడల్ స్కూల్ విద్యార్థిని దైద షారోన్ బాసర ట్రిపుల్ ఐటికి ఎంపికైంది. గత విద్య సంవత్సరం పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన దైద షారోన్ బాసర ట్రిపుల్ ఐటీలో సీటు రావడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



## రాహుల్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

జనగామ, మన చౌరాస్తా : రాహుల్ గాంధీ పార్లమెంట్ లో హిందువులపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని జనగామ హిందూ వాహిని సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంజయ్ నగర్ నగర్ చమన్ వద్ద చెవులో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హిందూ వాహిని నాయకులు మంతెన మణికుమార్, వెంపటి అజయ్, చిక్కుడు నాగేష్ మాట్లాడుతూ భారతదేశంలో హిందుత్వం అన్ని కులాలను గౌరవిస్తుందని, హిందువులు అన్ని కులాలను అక్కున చేర్చుకుంటుందని భారత సనాతన ధర్మాన్ని దేశ రక్షణ హిందుత్వాన్ని ప్రపంచ దేశాలు స్వాగతిస్తున్నాయన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో హిందువులపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు సమంజసం కాదని, వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పండుగ నరేష్, చందు, బొట్ల శ్రీకాంత్, ముదిగొండ ప్రశాంత్, ఇస్లావత్ శ్రీకాంత్, పడకంచి మహేష్, ఏనగందుల పవన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## రైస్ మిల్లు తనిఖీ

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలం చిన్నరామచర్ల గ్రామంలోని శ్రీ మిత్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లును డీసీఎస్‌వో నర్సింహరావు, ఎన్ఫోర్స్ డిపార్ట్మెంట్ ఎస్సై వెంకటేశ్వర్లు, బచ్చన్నపేట ఎస్సై సతీష్ నేతృత్వంలో సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్లు రమేష్, దేవ, టెక్నికల్ ఆఫీసర్ రామచందర్ కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. శ్రీ మీత్ర ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో ధాన్యం నిలువలు ఎంత ఉన్నాయి. ఏమైనా అవకతవకలు జరిగాయా, రికార్డు సరిగ్గా ఉన్నాయా లేదా అని పరీశిలించారు. శ్రీ మిత్ర ఆగ్రో ఇండస్ట్రీస్ యజమానులు దోంతుల రాజు, చేరివిరాల లక్ష్మీనారాయణ, రేణుకుంట సుమన్, కొత్తపల్లి కిరణ్ తదితరులు ఉన్నారు.



Local News



# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

## ▪ జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

**జనగామ, మన చౌరాస్తా :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మహిళా శక్తి పథకంతో మహిళల ఆర్థికాభివృద్ధి సాధించాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకాంక్షించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, లీడ్ బ్యాంక్ మేనేజర్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా శక్తి పథకం కింద రుణాలను మంజూరు చేసేందుకు చేపట్టబోయే యూనిట్లపై అధికారులు, బ్యాంకర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా మహిళా శక్తి పథకం కింద మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మైక్రో ఎంటర్ ప్రైజెస్ కింద 6,990 యూనిట్లు, పాడి పరిశ్రమ అభివృద్ధి కింద 6,000 యూనిట్లు పాడి గేదెలు, కోళ్ల పెంపకం కింద 1,200 పౌల్ట్రీ యూనిట్లు, ఫుడ్ ప్రాసెస్ కింద 100 యూనిట్లు మంజూరు చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. బ్యాంక్ అధికారులు, జిల్లా అధికారులు సమన్వయంతో మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి లబ్ధిదారులను గుర్తించాలన్నారు. పాడి పరిశ్రమకు అవకాశాలు మెండుగా ఉన్నందున గేదెల మంజూరులో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాడి గేదెల యూనిట్స్ మంజూరు చేయడంలో గతంలో ఒక పాడి గేదెతో ఉపాధి పొందుతున్న వారికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మార్కెట్లో నాటు కోళ్లకు మంచి డిమాండ్ ఉందని, కోడి పిల్లల తయారీ యూనిట్లను ఎంపిక చేసుకోవాలన్నారు. రుణం పొందే మహిళ శక్తి సంఘంలో సభ్యురాలు అయితే చాలు అని బ్యాంకు రుణాలు పొందేందుకు అర్హత ఉంటుందన్నారు. జిల్లాలో ఇటీవల మహిళలచే యూనిఫామ్ దుస్తులను కుట్టించేందుకు 52 యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని విజయవంతంగా చేపడుతున్నారన్నారు. మహిళలు ఆర్థిక ప్రగతి సాధించేందుకు 125 రకాల యూనిట్లు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ రంగమైన అభివృద్ధి పదంలో ముందుకు పోతున్నవారికి అవకాశాలు కల్పించాలన్నారు. ఒక వారంలోగా సమావేశాలు ఏర్పాటు చేసుకుని క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర అవగాహనతో రుణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మొగులప్ప, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీధర్, ఏపీడీ శ్రీనివాస్, జిల్లాలోని వివిధ బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్, ఖమ్మం రహదారిపై

# ఘోర ప్రమాదం

## ▪ ఆటో, కారు ఢీ.. ముగ్గురి దుర్మరణం

## ▪ మరో ముగ్గురికి గాయాలు

**మహబూబాబాద్, మన చౌరాస్తా :** కారు, ఆటో ఢీకొన్న ఘటనలో ముగ్గురు అక్కడిక్కడే దుర్మరణం చెందారు. ఈ దుర్ఘటన వరంగల్, ఖమ్మం ప్రధాన రహదారి మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలో శివారులో శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ఆటో, కారు ఎదురెదురుగా వచ్చి అదుపు తప్పి ఢీకొన్నాయి. ఆ సమయంలో ఆటోలో మొత్తం ఆరుగురు ప్రయాణికులు ఉన్నారు. స్పాట్ లోనే ఆటోలో ఉన్న ముగ్గురు మరణించారు. కాగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మరొకరికి గాయాలు అయ్యాయి. తీవ్రగాయాలైన వారిని వరంగల్ ఎంజీఎం కు తరలించారు. చనిపోయిన వారిలో వాల్య తండా కు చెందిన భూక్య నరేష్, బీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన పగిళ్ల కుమార్ (40), ఆటో డ్రైవర్ మల్లేశ్‌గా గుర్తించారు. బీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన మంజుల, అంజలి, అక్షయ అనే ముగ్గిరి పరిస్థితి విషమంగా ఉంది. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ రాంనాద్ కేకన్ సందర్శించి సహాయక చర్యలను ముమ్మరం చేశారు.




'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812




# కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**జనగామ, మన చౌరాస్తా :** ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన కార్యాలయాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రతి కార్యాలయాలను సందర్శించి పరిశీలిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యాలయంలో ఉన్న మరుగుదొడ్ల నిర్వహణ పనితీరును పరిశీలిస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు పరిశుభ్రతపై ప్రతిరోజు దృష్టి పెట్టాలన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదురుగా నీటి నిలువపై రోడ్లు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశిస్తూ తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయాన్ని సందర్శించి పాత పేపర్లను తీసివేయాలని, పనిచేయని సామాగ్రిని స్టోర్ రూమ్ కు తరలించాలన్నారు. లిఫ్ట్ మరమ్మతుల కొరకు సంబంధిత కంపెనీ వారికి సమాచారం పంపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏవో రవీందర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.




# అన్నదానం గొప్పది

**వరంగల్, మన చౌరాస్తా :** అన్ని దానాలకంటే అన్నదానం గొప్పది 320 ఎఫ్ హనుమకొండ లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకటరెడ్డి, రీజియన్ చైర్మన్ జన్నపురెడ్డి రాజిరెడ్డి, జోనల్ చైర్మన్ డాక్టర్ సిరికొండ భాస్కరరావు అన్నారు. వరంగల్ భద్రకాళి ఆలయ సమీపంలో 320 ఎఫ్ జిల్లా లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ సుబేదారి ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకటరెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో హంగర్ రిలీఫ్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామని, సామాజిక సేవలో బాధ్యతగా ప్రతి ఒక్కరూ ప్రజలకు సేవలు అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సుబేదారి హనుమకొండ ప్రెసిడెంట్ డాక్టర్ వీణా శ్రీనివాస్, సెక్రటరీ మహమ్మద్ సలీముద్దీన్, వైస్ ప్రెసిడెంట్ కోటిని శ్రీనివాస్, హన్మకొండ రాయల్స్ దుస్స శివశంకర్, శ్యాం సుందర్, హసన్ పర్తి ప్రెసిడెంట్ కృపాకర్, కోశాధికారి శేఖర్ పాల్గొన్నారు.

# ప్రజల కోసమే బీజేపీ పోరాటాలు

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** నిరుద్యోగుల కోసం బీజేవైఎం చేస్తున్న ధర్నాకి వెళ్లకుండా ముందస్తూ అరెస్ట్ లు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలనకు సంకేతమని బీజేవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్న నిరుద్యోగ సమస్యలు పరిష్కారం చేయకుండా కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం తెలంగాణలోని అన్ని జిల్లాల కలెక్టరేట్ ముట్టడికి బీజేవైఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపునిచ్చిందన్నారు. ఆ ధర్నాకు వెళ్లకుండా బీజేవైఎం నాయకులను ముందస్తూ అరెస్ట్ చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో మంచాల రాజశేఖర్, కక్కర్ల గణేష్, కంటేం భాస్కర్, రాంబాబు, కిషన్ పాల్గొన్నారు.



# పూజా హెగ్డేకు టిల్లు సలహాలు

**మన చౌరాస్తా, సినిమా :** ఐ హ్యావ్ ఒన్ సజెషన్ ఫర్ యు.. అని సిద్ధు జొన్నలగడ్డ చెప్పిన మాటలను సీరియస్‌గా తీసుకున్నారు నటి పూజా హెగ్డే. అయితే సిద్ధు ఆ సజెషన్ ఇచ్చినప్పుడు అక్కడెక్కడో మంచు కొండల్లో ఉన్నారు. కానీ తానెక్కడుంటే అక్కడే ఆ మాటను ఇంప్లిమెంట్ చేస్తున్నారు నటి పూజా హెగ్డే. ఇంతకీ సిద్ధు ఏమన్నారు? పూజా ఏం చేస్తున్నారు? విన్నారుగా అదీ సంగతి... అలా వెళ్లి చిల్ అవ్వండి అని.. అయితే ఈ వెర్షన్‌నే తనదైన స్టైల్‌లో ఇంప్లిమెంట్ చేసేస్తున్నారు బ్యూటీఫుల్ పూజా హెగ్డే. నచ్చినంత సేపు పడుకోవడం, ఉన్న చోట గెంతులేయడం, సినిమాటోగ్రాఫర్ చెయిర్‌ని కబ్జా చేయడం.. ఒకటేంటీ ? పూజా అల్లరిని చూసి ఫిదా అవుతున్నారు నెటిజన్లు. చోటా చోటా సరదాలు లేకుంటే లైఫ్ ఏం బావుంటుందంటూ కొంటెగా కన్నుగీటుతున్నారు మిస్ హెగ్డే. తాను ఎక్కడుంటే అక్కడ మోత మోగిపోవాల్సిందేనని అంటున్నారు ఈ భామ. అంతెందుకు ఆమె సెట్లో ఉంటే ప్లే లిస్ట్ నాన్‌స్టాప్‌గా సౌండ్ చేస్తూనే ఉంటుందట. అంతగా మ్యూజిక్‌ని ఇష్టపడతానంటున్నారు మేడమ్ పూజా. ప్రస్తుతం తమిళ్‌లో సూర్యతో ఓ సినిమా చేస్తున్నారు పూజా హెగ్డే. నార్త్ లోనూ కొన్ని సినిమాలున్నాయి. త్వరలోనే నాగచైతన్యతో ఓ సినిమా చేయడానికి కమిట్ అయ్యారు. కెరీర్‌లో సక్సెస్ కొత్తగాదు, గ్యాప్ కొత్తగాదు, ఫెయిల్యూర్స్ కొత్త కాదు. అలాగని డీలా పడితే ఎలా? రేపు బావుంటుందనే నమ్మకంతో మన పని మనం చేసుకుపోవడమే నాకు తెలిసిన పని అని అంటున్నారు మేడమ్ పూజ.